www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 9 ఆగస్టు 2023

5

వైఎస్ఆర్



నేడు పర్యాటకంపై సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈనెల 9న ఉదయం 9.30 గంటలకు 'రాయలసీమ పర్యాటక ప్రదేశాలు' ఉపన్యాసం1' లో భాగంగా 'లంకమల్ల అభయారణ్య విశేషాలు' అనే అంశంపై వివేక్ లంకమల ప్రసంగించనున్నారని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం వి సి ఆచార్య చింతా సుధాకర్, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, గౌరవ అతిథిగా వైయస్సార్‌జిల్లా పర్యాటకశాఖ అధికారి ఎస్.మల్లికార్జునరావు హాజరవుతారని పేర్కొన్నారు.

'మధ్యాహ్న భోజనం'కు

ధరల మంట

మధ్యాహ్న భోజన పథకము

Mid Day Meal Scheme

పెరిగిన కూరగాయలు, నిత్యావసర ధరలతో 'వంట' కార్మికుల అవస్థలు

మా బాధను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన

జీతాలు కూడా భోజనం తయారీకే ఖర్చు చేస్తున్న వైనం



ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మధ్యాహ్న భోజన పథకానికి కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరల భారం పడింది. ధరలు విపరీతంగా పెరగడంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు వంట వండి వండించడానికి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. ముందు నుంచి అమలులో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని వైసిపి ప్రభుత్వం వచ్చాక 'జగనన్న గోరుముద్ద' గా నామకరణం చేశారు. అప్పటి నుంచి మెనూలో మార్పులు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ నిర్దేశించిన మెనూ ప్రకారం వంటలు వండి పెట్టడానికి పథకం కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా తమ వేతనం నుంచి ఖర్చు చేసి మరీ విద్యార్థులకు రుచికరమైన భోజనం వండిపెడుతున్నారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో 13 ప్రాథమిక పాఠశాలలు, ఒక్క ప్రాథమికోన్నత పాఠశాల, 3 ఉన్నత పాఠశాలలున్నాయి. ఉండగా అందులో ఒకటి నుండి 5వ తరగతి చదివే విద్యార్థులు 886 మంది, 6 నుండి 10వ తరగతి చదివే పిల్లలు 1184 మంది ఉన్నారు. రూరల్ పరిధిలో 29 ప్రాథమిక పాఠశాలలు, 3 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 2 ఉన్నత పాఠశాలలో ఉండగా అందులో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదివే పిల్లలు 902 మంది, 6 నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు 972 మంది ఉన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వండి వడ్డిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక్కో విద్యార్థికి రూ.5.88, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థికి రూ.8.57 చొప్పున ప్రభుత్వం నుండి నిధులు వస్తున్నాయి. ఈ ఏడాది జనవరి నుండి కొత్త మెనూ అమల్లోకి వచ్చింది. కూరగాయల పలావ్, వెజిటేబుల్ బిర్యాని, కుర్మా, సాంబార్ బాత్, ఆకుకూరల పప్పు వంటి పలు రకాల వంటకాలు వండాలని చెబుతున్నారే కానీ వాటికయ్యే ఖర్చులు మాత్రం ప్రభుత్వం పెంచడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం బియ్యం, గుడ్లు, చిక్కీలు, రాగి పిండి, బెల్లం మాత్రమే సరఫరా చేస్తోంది. కూరగాయలు, నూనె, కందిపప్పు, గ్యాస్ తదితర సరుకులను ప్రభుత్వం ఇస్తున్న తక్కువ ఛార్జీలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఉందని కార్మికులు వాపోతున్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర దాదాపు రూ.1200, నూనె లీటరు రూ.160, టమోటాలు కిలో రూ.150, పచ్చిమిర్చి కేజీ రూ.120 ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి నిత్యావసర సరుకు ధర పెరిగిందని, తమపై అదనంగా భారం పడుతోందని, దీంతో ఆర్థికంగా చితికిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న వంట చార్జీలు సరిపోక కార్మికులకు వస్తున్న రూ. 3 వేల జీతాలు కూడా వెచ్చించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని కార్మికులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు అప్పులు చేస్తూ కూడా పథకాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఆర్థిక ఇబ్బందులను గ్రహించి వంట చార్జీలను పెంచాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

పెరిగిన ధరలతో నిర్వహణ కష్టం



కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కష్టంగా మారింది. మాకు వచ్చే జీతాలు సైతం విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ఖర్చు చేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే ధరలలోనే మూడు రోజులు రాగి జావా, ఐదు రోజులు గుడ్లు వండి విద్యార్థులకు వడ్డిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఆర్థిక ఇబ్బందులను గమనించి ప్రభుత్వం వంట ఛార్జీలు పెంచాలి.

- వెంకట రమణమ్మ, మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు, ఎర్రగుంట్ల.

ఒక్కో విద్యార్థికి రూ.15 - 20 చెల్లించాలి

ఒక్క పూట భోజనానికి ప్రభుత్వం ఒక్కో విద్యార్థికీ రూ.5.88 నుండి రూ.8.57 మాత్రమే ఇస్తోంది. అది వంట కార్మికులకు ఏమాత్రం సరిపోదు. ప్రభుత్వం దీనిపై చర్చించి ఒక్కో విద్యార్థికి రూ.15 నుండి రూ.20 చెల్లించాలి. అలాగే వంట కార్మికులు చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు కూడా పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- బి. మనోహర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి.

కార్మిక వర్గాన్ని విస్మరిస్తే

ప్రభుత్వ పతనం తప్పదు

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్, విద్యుత్, విఆర్ఎల శాంతియుత ఆందోళనలపై ప్రభుత్వ నిర్బంధకాండ చేయడం దురదృష్టకరమని, కార్మిక వర్గాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం బేషజాలకు పోకుండా పరిష్కరించాలని తెలిపారు. జగన్ ఎన్నికల వాగ్దానం అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరైంది కాదని తెలిపారు. మున్సిపల్ మహిళా కార్మికులపై పురుష పోలీసుల దాడి అమానుష్యమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని విస్మరిస్తే ప్రభుత్వాలు పతనం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్, విద్యుత్, విఆర్ఎల శాంతియుత ఆందోళనలపై ప్రభుత్వ నిర్బంధకాండను ఖండించారు. శాంతియుతంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళనలకు పిలిపిస్తే, రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే నిర్బంధకాండ ప్రవేశపెట్టిందని, కార్మిక వర్గాన్ని విస్మరిస్తే ఏ ప్రభుత్వమైనా పతనం తప్పదన్నారు. 2019 ఎన్నికల ముందు వైసిపి కాంట్రాక్టు వర్కర్స్ అందరిని పర్మనెంట్ చేస్తానని అధికారంలోకి వచ్చాక విస్మరించారని విమర్శించారు. జీరో వన్ జీరో పద్దు కింద జీతాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులందరికీ రిస్క్ హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరితే కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం భేషరతులకు పోకుండా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ ఆఫీస్ ముందు శాంతి యుతంగా ఆందోళనకు కార్మికులు చేపడితే ముందస్తు అరెస్టులు, కలెక్టర్ ఆఫీస్ వద్దకు రాకుండా అడ్డుకోడాలు, ఆందోళన చేస్తున్న మహిళ కార్మికులపై పురుష పోలీసుల దాడి ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో నలుగురు మున్సిపల్ కార్మికులపై పోలీసుల దాడి వల్ల తీవ్రమైన గాయాలు అయ్యాయని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్ జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

వైవీయూలో దూరవిద్యా కోర్సులు : విసి



మాట్లాడుతున్న విసి చింతా సుధాకర్

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా దూరవిద్యా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం వి సి ప్రొఫెసర్ చింతా సుధాకర్ వెల్లడించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. సి.పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సిడిఓఇ) విద్యా సేవలు ప్రారంభ మయ్యాయన్నారు. ఈ విద్య సంవత్సరం నుంచి ఎంఎ ఎకనామిక్స్, ఇంగ్లీష్, చరిత్ర, జర్నలిజం, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, ఎంఎ స్పెషల్ తెలుగు, ఎం కామ్ జనరల్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో ఉన్నత విద్యను విస్తృత పరిచేందుకు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తే ఆయన ఆకాంక్షల మేరకు ఏర్పాటైన వైవీయూ అనతికాలం న్యాక్ ఎ గ్రేడ్ పొంది అత్యున్నత విద్యాసంస్థగా నిలిచిందన్నారు. ఇంతటి అభివృద్ధికి కారణం ఇప్పటివరకు పనిచేసిన ఉపకులపతులు, అధ్యాపకుల సిబ్బంది సమిష్టి కృషి అన్నారు. రాష్ట్రంలో విశిష్టమైన ఖ్యాతిని మొదటిసారిగా దూరవిద్య, ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభిస్తున్నామన్నారు. పేదరికం, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, కుటుంబ బాధ్యతలు మోయల్సిన పరిస్థితులు రావడం, రెగ్యులర్‌గా చదువులు కొనసాగించలేని వారికి, ఉద్యోగాలు చేస్తున్న వారికి దూరవిద్య కోర్సులు అద్భుత అవకాశం అన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలో దూరవిద్య కోర్సుల కోసం లెర్నర్ సపోర్ట్ సెంటర్లను, ప్రత్యేక కేంద్రాలను ప్రారంభించనున్నామని తెలిపారు. దూరవిద్య కోర్సులకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు. దూర విద్యను అందుబాటులోకి తేవడానికి కృషి చేసిన సి డి ఓ ఈ డైరెక్టర్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, అందులోని సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్ రఘునాథరెడ్డి, దూర విద్యా కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి, ఉపసం చాలకులు డాక్టర్ శ్రీధర్ బాబు, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫె సర్ ఎస్. రఘునాథరెడ్డి, దూర విద్యా కేంద్రం ఉపసం చాలకులు డాక్టర్ శ్రీధర్ బాబు, బ్రౌన్ గ్రంథాలయ సంచాల కులు ఆచార్య రామ ప్రసాద్ రెడ్డి, ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ ఎస్. వి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైద్య విద్యతో వ్యాపారం దుర్మార్గం



మాట్లాడుతున్న బొజ్జ తిరుమలేష్

ప్రజాశక్తి - కడప

వైద్య విద్యతో వ్యాపారం చేయడం దుర్మార్గమని, 107, 108 జీవోలను ఉపసంహరించుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో కన్వీనర్ కోట సీట్ల తగ్గింపును విరమించుకోవాలని అన్నారు. మంగళవారం కడప నగరంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను వ్యాపారం కేంద్రాలుగా మార్చే విధంగా 107, 108 జీవోలను తీసుకురావడం దారుణం అన్నారు. మెడికల్ సీట్ల భర్తీ విషయంలో విద్య వ్యాపారానికి రాష్ట్ర ప్రభుత్వం తొత్తుగా మారుతుందన్నారు. మూడు కేటగిరీలుగా సీట్లను విభజించి వాటిలో 50 శాతం సెల్ఫ్ ఫైనాన్స్, ఎస్ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు తీరని అన్యాయమని చెప్పారు. కేవలం 25శాతం సీట్లకు మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడం సరికాదని మిగిలిన 75శాతం మేనేజ్మెంట్ అప్పచెబుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. పేద, సామాన్య మధ్యతరగతి వర్గాల వారికి వైద్య విద్యను అందని ద్రాక్ష చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమా అని ప్రశ్నించారు. నూతన మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని ఆర్భాటంగా ప్రకటి ంచడం మెడికల్ సీట్లు అమ్మకానికేనా అని ప్రశ్నించారు. ఈ నిర్ణయం వల్ల కేవలం డబ్బున్న వారికే వైద్య విద్య దొరుకుతుందని వైద్య కళాశాలలో కన్వీనర్ కోట సీట్ల తగ్గింపు విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లను తక్షణమే ఉపహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యార్థులతో కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ పొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహబూబ్ బాషా పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ, వైద్యాధికారులు

నులి పురుగుల నిర్మూలన మాత్రలు వేయించాలి

ప్రజాశక్తి-అట్లూరు

మండలంలోని అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు తప్పక వేయించాలని ఎంపిడిఒ సుజాతమ్మ వైద్యాధికారులను కోరారు. మంగళవారం స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆల్‌బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వివరించాలన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంఘాలు భాగస్వాములు కావాలని చెప్పారు. ఈనెల 10న ది వార్మింగ్ డే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈనెల 17 వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఒకటి నుంచి రెండేళ్ల వరకు పిల్లలకు అర్ధమాత్రలు వేయాలన్నారు. 3 నుంచి19 ఏళ్ల వయస్సు కల్గిన విద్యార్థులతో పాటు పాఠశాలకు వెళ్లని వారికి అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు గుర్తించి మాత్రలు వేయించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తర్వాత ప్రతి విద్యార్థికీ ఒక మాత్రను పిల్లల చేత తినిపించాలని చెప్పారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డి.విశ్వంత్, ఎంఇఒ విలియంరాజు, సిహెచ్ఒ మురళి, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం పంపిణీ

ప్రజాశక్తి-చెన్నూరు



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న ఎంపిపి, ఎంపిడిఒ

మండలంలోని అరుంధతీనగర్‌లో నివాసముంటున్న కొత్తపల్లి చౌడమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలు ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ఎంపిడిఒ సురేష్ బాబు, గ్రామ పంచాయతీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా చేసిన వారు సహజ మరణం చెందితే రూ. లక్ష ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అందులో భాగంగా తక్షణ ఆర్థిక సాయంగా రూ. 10 వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. మిగతా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ సహాయకులు చైతన్య పాల్గొన్నారు.

'పిఎం స్వనిధి' చిరు వ్యాపారులకు చేయూత

- కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

ప్రజాశక్తి - కడప అర్బన్

వీధి వ్యాపారులు, చిరు వర్తకుల కుటుంబాలకు ఆర్థిక సంక్షేమం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పిఎమ్ స్వనిధి పథకం ఎంతగానో చేయూతను అందిస్తుందని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ అన్నారు. మంగళవారం నగర వీధి విక్రయదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొన్ని జోన్స్‌ను ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిలిపివేయాలని చెప్పారు. మెప్మా పీడీ వై.సురేష్‌రెడ్డి మాట్లాడుతూ వీధి విక్రయదారులు రుణాలను సద్వినియోగం చేసుకుని సక్రమంగా వ్యాపారాలను చేసుకొంటూ బ్యాంకుల ద్వారా మరికొంత రుణం తీసుకుని వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం మరి కొన్ని పథకాలును అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్డీఎం దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఆర్థికంగా మరింత బ్యాంకు వారు సహాయ సహకారాలు అందించాలని కోరారు. డిజిటల్ పేమెంట్ ద్వారా లావాదేవీలు చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రుణాల చెల్లింపులో నిబద్ధత పాటించి, అధిక రుణాల మంజూరుకు అర్హత సాధించిన లబ్దిదారులకు, మొత్తాలు మంజూరు చేయడంలో ప్రతిభ కనబర్చిన బ్యాంక్ సిబ్బందిని, మెప్మా సిబ్బందిని కమిషనర్ సన్మానించారు. కార్యక్రమంలో వివిధ బ్యాంక్ మేనేజర్లు, జిల్లా జీవనోపాధి అధికారి నాగరాజు, సిటీ మేనేజర్ హరి ప్రసాద్ రెడ్డి, సిఒలు, సిఎల్ఆర్‌పిలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్

నేటి నుంచి 'మేరామట్టి..మేరా దేశ్'

కడప : ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈనెల 9 నుంచి 15 వరకు మేరామట్టి.. మేరాదేశ్ కార్యక్రమం జిల్లాలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయ్‌రామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని ప్రేరేపించి ఉత్తేజపరిచేలా 'నేల తల్లికి నమస్కారం', "వీరులకు వందనం" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వ హించాలని అధికారులకు సూచించారు. అన్ని గ్రామ పంచాయతీ, మండల ప్రధాన కార్యాలయాల వద్ద, అన్ని పట్టణ కేంద్రాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రారంభించాలన్నారు.

అమ్మపాలే బిడ్డకు అమృతం

ప్రొద్దుటూరు : అమ్మపాలు అమృతంలాంటివని శిశువైద్యనిపుణురాలు డాక్టర్ కాత్య అన్నారు. తల్లిపాలవారోత్సవాలలో భాగంగా ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కాత్యానర్సింగ్ హోమ్‌లో అమ్మపాల విశిష్టతపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ముర్రుపాలు పట్టించడం వల్ల పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మెదడువాపు వ్యాధిని అరికట్టవచ్చన్నారు. ఆసుపత్రిలోని గర్భిణులు కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలోనూ మహిళా డాక్టర్ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు సరస్వతిరెడ్డి, కార్యదర్శి ఉషారాణి, కోశాధికారి అనూరాధ పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కడప అర్బన్ : నగరంలోని ఎస్‌బిఐ కాలనీలో ఉన్న పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ హై స్కూల్‌లో ఈనెల 15న 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీస్ స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు చేసిన పోరాటాలు మరువలేమన్నారు. స్వాతంత్ర్యం గురించి విద్యార్థులకు తెలియపరిచేలా వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొవడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి


ప్రజాశక్తి- కడప

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష అధికారులకు సూచించారు. మంగళవారం కడపలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి ప్రజలు వివిధ రకాల సమస్యలను తీసుకువచ్చారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

నేడు కేంద్ర కార్యాలయాల ఎదుట నిరసన

ప్రజాశక్తి- కడప అర్బన్

'క్విట్ కార్పొరేట్ -దేశ్ కి బచావో' పేరుతో ఈనెల 9న హెడ్ పోస్ట్ ఆఫీస్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదుట నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామపక్ష రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు దస్తగిరిరెడ్డి, ఎం.వి సుబ్బారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, పేదలు, కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని తెలిపారు. నిరసనగా పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.



పార్టీలో చేరిన వారితో నాయకులు

20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక


ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి, రాయలసీమ జిల్లాల ఇన్‌ఛార్జ్ జంగా గౌతమ్ ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గం, కడప కార్పొరేషన్ 17వ డివిజన్ చెందిన 20 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిడుగు రుద్రరాజు వారిని పార్టీ కండువా వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెసుకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. బత్తల జయ క్రిష్ణ, రవికుమార్, బి.శ్రీనివాసులు, ఏ. వెంకటయ్య, గోపాలకృష్ణయ్య, సి. రవికుమార్, సాయి, అబ్దుల్, కరీం, వారి కుటుంబాలతో సహా కాంగ్రెస్ సభ్యత్వం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు పి.చంద్ర శేఖర్ రెడ్డి, విష్ణు ప్రీతం రెడ్డి, మదురెడ్డి, చెప్పలి పుల్లయ్య, మామిళ్ళ బాబు, హబీబ్ ,రాజశేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళి

ప్రజాశక్తి - కడప

హైదరాబాదులో చికిత్స పొందుతూ మరణించిన ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి మంగళవారం కడపలోని మానవ హక్కుల సంఘం కార్యాలయంలో ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది షేక్ అమీన్‌పీరా పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్దర్ ఎన్నో ప్రజా ఉద్యమ గేయ రచితగా దశాబ్దాలపాటు ఉద్యమ గేయాలు పాడి, విప్లవ పాటలు చేసి శ్రామిక ప్రజలను ఉర్రూతలు ఊగించారని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి పౌరుడిని తన ఉద్యమ పాటలతో చైతన్య పరిచిన గద్దర్ మరణం ప్రజాకళాకారులకు, జానపద కళా కారులకు తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. కార్యక్రమంలో కరిముల్లా, బాషా, శీను, అహమదుల్లా, సమీర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న న్యాయవాది అమీన్‌పీరా


పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సిఐ నరేష్‌బాబు

పోలింగ్‌స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని కొలవలి, యామవరం, కొత్తపల్లి గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సిఐ నరేష్‌బాబు మంగళవారం ఆయా పోలింగ్‌స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల 19న జరగనున్న సర్పంచు, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ బూత్ వద్ద పగడ్బందీగా బందోబస్తు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశీలనలో హెడ్ కానిస్టేబుల్ శేషారెడ్డి పాల్గొన్నారు.

19న సర్పంచు, వార్డు సభ్యుల ఎన్నిక

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలో ఖాళీగా ఉన్న సర్పంచు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికలను ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సూర్య నారాయణరెడ్డి తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కొలవలి గ్రామ సర్పంచ్, యామవరం, కొత్తపల్లి గ్రామాల్లో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరిస్తున్నామన్నారు. ఆయా పదవులకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసుకోవచ్చన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు.

దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా సిద్ధు

ప్రజాశక్తి - ముద్దనూరు



దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామనికి చెందిన ఓతూరు సిద్ధు నియమితులయ్యారు. ఆ మేరకు దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓతూరు రసూల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ సుంకేసుల బాదుల్లా నియామక ఉత్తర్వులు అందజేసినట్లు సిద్ధు తెలి పారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ దూదేకుల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర నాయకులకుకృతజ్ఞతలు తెలిపారు.

10 వరకు వార్డు మెంబర్లకు నామినేషన్లు

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని సురభి, గడ్డంవారిపల్లె, చక్రాయపేట గ్రామాల్లో అయిదు వార్డు మెంబర్లకు మంగళవారం నుంచి గురువారం వరకు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఒ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సురభి గ్రామంలో 11వ వార్డు బిసి, 13వ వార్డు బిసి, చిలేకంపల్లె, గడ్డంవారి పల్లెలో ఐదు వార్డు యుఆర్, చక్రాయిపేట పదో వార్డు యుఆర్, 11వ వార్డు బిసి రిజర్వేషన్ ప్రకారం నామినేషన్ పత్రాలు స్వీకరిస్తామన్నారు.

వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలో వార్డు వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చని నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒసి జనరల్ -1, బిసి-బి-1 మొత్తం రెండు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తిగలవారు బుధ, గురువారాల్లో నగర పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు 14న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు.

సభ్యుల అవసరాల మేరకు రుణాలు ఇవ్వండి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

డ్వాక్రా సభ్యుల అవసరాల మేరకు రుణాలు ఇప్పించాలని డిఆర్‌డిఎ ఏరియా కో-ఆర్డినేటర్ నీలకంఠారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని మహిళా సమాఖ్య భవనంలో గ్రామ సమాఖ్య సంఘాల బలోపేతంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఎం మంజునాథ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఈతకెళ్లి యువకుడి మృతి

ప్రజాశక్తి - వల్లూరు

ఆదినిమయపల్లి ఆనకట్ట వద్ద సోమవారం సాయంత్రం సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తూ గల్లంతయిన గణేష్ (17) మృతి చెందాడు.


మృతి చెందిన గణేష్

మంగళవారం ఎస్ఐ పెద్ద ఓబన్న అందించిన వివరాల మేరకు.. కడప నగరానికి చెందిన ముగ్గురు యువకులు సోమవారం సాయంత్రం ఆదిని మ్మాయపల్లి డ్యాం వద్దకు ఈతకు వచ్చారు. వారిలో కడప చిన్న చౌక్‌కు చెందిన గణేష్ నీట మునిగిపోయాడు. ఈ విషయాన్ని మిగతా ఇద్దరు యువకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డ్యాంలో గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం మృతదేహం బయటపడింది. పోలీ సులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తర లించారు.

రైలు కిందపడి మరో యువకుడు..

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల


అబ్దుల్లా(ఫైల్‌ఫొటో)

ఎర్రగుంట రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ మీద మంగళవారం తెల్లవారుజామున యువకుడి మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడు ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ అమృత్‌నగర్‌కు చెందిన షేక్ అబ్దుల్లా (21) గా గుర్తించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు షేక్ ముంతాజ్ కుమారుడు షేక్ అబ్దుల్ సోమవారం అర్ధరాత్రి ఎర్రగుంట రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మంగళవారం అమృత్ నగర్‌లోని ముంతాజ్ నివాసం వద్దకెళ్లి అబ్దుల్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.


నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు చంద్రశేఖర్

అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ అబ్దుల్ మృతి పట్ల అనేక అనుమానాలున్నాయని తెలిపారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి తగిన విధంగా న్యాయం చేయాలని కోరారు. నివాళులర్పించిన వారిలో పొద్దుటూరు సిపిఎం కమిటీ కార్యదర్శి సత్యనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్‌కుమార్, మున్సిపల్ యూనియన్ పట్టణ కార్యదర్శి సాల్మన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవణమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు గుర్రమ్మ, మహిళా సంఘం కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి, పట్టణ కమిటీ సభ్యులు వలీ, సుబ్బయ్య, రమేష్, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సిఎం ప్రత్యేక చొరవ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు


ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

మైదుకూరులో రూ.34 కోట్లతో ఆరు ఎకరాల్లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి, మైదుకూరు ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. ఆ పనులను త్వరలో ప్రారంభించేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోతున్నట్లు తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ ప్రజల కోసం వంద పడకల ఆస్పత్రిని అన్ని రకాల వసతులతో అందు బాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తు న్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గగ్గితిప్ప దగ్గర అయిదెకరాల్లో రూ.1.15 కోట్లతో నూత నంగా పశువుల సంతను మౌలిక వసతులతో నిర్మాణం చేపట్టామన్నారు. పాత సంత స్థలంలో రోడ్డు వెంబడి రూ.60 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ గదులు, సంత లోపలి వైపు రూ.75 లక్షలతో రైతు బజారును ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గ పరిధిలో 83 సచివాలయాల పరిధిలో 82,500 గృహాలకు వెళ్లగలిగామన్నారు. ప్రజలకు అవసరమైన 36,550 ధ్రువీకరణ పత్రాలను అందిం చామన్నారు. రాబోయే ఏడాదిలో మైదుకూరును మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేనివిధంగా ఇనుపుట్ సబ్సిడీ మైదుకూరు నియోజకవర్గానికి రూ.40కోట్లు, పంటలబీమా రూ.72 కోట్లు రైతులకు మంజూరైందన్నారు. మున్సిపాలిటీలో కొన్నిచోట్ల డ్రయినేజీ సమస్య ఉందని, త్వరలోనే రూ.120 కోట్లతో డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అందులో భాగంగా పలు వార్డులలో సిమెంట్ రోడ్లు, డ్రైన్‌ల పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు పథకాలను సీఎం జగన్ అమలు చేయడం వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిం దన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి సీఎం జగన్ మాత్రమే అన్నారు. మైదుకూరు మున్సి పాలిటీ పరిధిలో 2,510 మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. మైదుకూరు పరిధిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఒక పెద్ద టౌన్ షిప్‌గా మారబోతుందన్నారు. డ్రెయినేజీ కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి, ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. నియోజకవర్గ వ్యాప్తం గా ఆర్అండ్‌బి రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. రెండవ విడతలో పెండింగ్‌లో ఉన్న రోడ్లను కూడా నిర్మించేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. గతంలో నిర్లక్ష్యం చేసిన అన్ని రోడ్లకు రూ.కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేశామన్నారు. గత నాలుగేళ్లుగా కెసి, తెలుగుగంగ కాలువలకు సకాలంలో నీటిని విడుదల చేశామన్నారు. ఈ ఏడాది జులై 1న తెలుగుగంగ నీటిని విడుదల చేశామన్నారు. కెసి కాలువకు సాగు నీరు విడుదలకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 83 సచివాలయాలకు గానూ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను దాదాపు పూర్తి చేశామన్నారు. రజకులకు వైఎస్ జగన్ ప్రభుత్వం 150 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే బిసిల్లో వెనుకబడిన మరో 40 కులాలకు 100 యూనిట్ల ఉచిత కరెంటు పథకానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దొమ్మర, గంగిరెద్దుల, పట్రా తదితర కులాల వారు స్థానిక ట్రాన్స్ కో సిబ్బందిని కలిసి దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు.

మారని ట్రాన్స్‌కో అధికారుల పనితీరు!

వాహనం లేక ఇక్కట్లు - అధికారికి తప్పని తిప్పలు

ప్రజాశక్తి - కొండాపురం

నెల రోజులుగా వాహనం లేక ట్రాన్స్‌కో అధికారులు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే.. కొండాపురం 220కెవి సబ్‌స్టేషన్‌లో ఎడిఇ విధుల నిర్వహణ నిమిత్తం ట్రాన్స్ కో సంస్థ అద్దె ప్రాతిపదికన వాహనం సమకూర్చారు. ఈ కాంట్రాక్టును అదే ట్రాన్స్ కో డిపార్ట్‌మెంట్‌లో ఒక ఉద్యోగికి అప్పగించారు. అయితే మూడేళ్లుగా సదరు వాహనానికి యజమాని డ్రైవర్‌ను సమకూర్చలేదు. కొండాపురం జికెఎల్ఐఎస్ సబ్‌స్టేషన్‌లో హెల్పర్‌గా పని చేస్తున్న కార్మికుడుని డ్రైవర్‌గా ఉపయోగించుకుంటున్నారు. గత నెలలో ఇక్కడ ఎడిఇగా పనిచేస్తున్న గోవర్ధన్ డ్రైవర్ లేకుండా వాహనం నడపడం వల్ల ప్రమాదానికి గురయ్యారు. అప్పటినుండి ఇప్పటివరకు నెల రోజులుగా కాంట్రాక్టు కుదుర్చుకున్న యజమాని ప్రత్యామ్నాయంగా వాహనాన్ని సమకూర్చలేదు. ఈ నేపథ్యంలో ఎడిఇకి తిప్పలు తప్పడంలేదు. వాహన యజమానిపై ట్రాన్స్ కో అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. అంతేకాక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంపై కాంట్రాక్టర్‌కు, అధికారులకు లోపాయికారి ఒప్పందం ఉందనా పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

ఓటరు జాబితాపై అపోహలొద్దు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ వెంకటేశులు

పులివెందుల నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆర్‌డిఒ వెంకటేశులు పేర్కొ న్నారు. మంగళవారం ఆయన ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజ కీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఓటరు జాబితాను బిఎల్ఒలతో పకడ్బందీగా నిర్వహి స్తున్నా మని పేర్కొన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి అవకతవకలు లేకుండా ఓటర్ల జాబితాను రూపొందిస్తామన్నారు. త్వరలోనే ఓటర్ల జాబితాను ప్రతి రాజకీయ పార్టీకి అందిస్తామని, అందులో ఏమైనా తప్పు ఉంటే సరి చూసు కోవాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లా డుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుంటే తమకు ఎలాంటి బేధా భిప్రాయాలు లేవన్నారు. మరణించిన వ్యక్తుల పేర్లను కచ్చితంగా తొల గించాలని ఆదేశించారు. ఇంటి నంబర్ల వారీగా ఓటర్ల జాబితా కచ్చితంగా ఉం డాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి తరపున మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, హఫీజ్, టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జన సేన తరపున శ్రీపతి శ్రీనివాసులు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జీవన విధానానికి ఆయుర్వేదం శ్రేష్ఠం


ఆయుర్వేద అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

జీవన విధానానికి ఆయుర్వేదం చాల శ్రేష్ఠమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఆయుర్వేద వైద్యులు రాజు తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేరళ ఆయుర్వేద వైద్యంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ నవీకరణలోని మానవ జీవన విధానంలో అనేక మార్పులు సంభవిస్తున్నప్పుడు మానవ ఆరోగ్యం మీద ఎంతో దుష్ప్రభావం చూపిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో ఆరోగ్య భద్రతకు రోగనిరోధక శక్తిని పెంపొందించుటకు ఆయుర్వేద వైద్యం చాలా ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అనంతరం వైద్యులు విశ్వనాథ్ మాట్లాడుతూ ఆయుర్వేద ఔషధాలు విభిన్న వ్యాధుల నివారణకు చాలా ఉపయోగ పడుతాయని తెలిపారు. అనంతరం వ్యాధి సోకకుండా ఔషధాల ద్వారా చేపట్టే మందులపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బోధన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల



తరగతి గదిలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డు

పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ద్వారా విద్యను బోధిస్తున్నట్లు ఎంఇఒ శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులురెడ్డి తెలిపారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నూతన టెక్నాలజీలో భాగంగా ఐఎఫ్‌ఎ ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి తరగతికి డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలకు నూతనంగా 5 కంప్యూటర్లు కూడా మంజూరైనట్లు వివరించారు. వృత్తి విద్యా కోర్సులను ఎస్ఎస్ఎ ద్వారా ఐటీ, ఎలక్ట్రానిక్స్ కోర్సులను, వాటికి సంబంధించిన వృత్తి విద్య ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్‌లో శిక్షణనిచ్చి నాలుగు సంవత్సరాలు ఉపకారవేతనం వచ్చేలా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. యూనిఫామ్, టెక్స్ట్‌బుక్స్, నోట్ బుక్స్, షూ వంటివి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఉండే అధునాతన సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మంచి విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రఓబుల్‌రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్థానిక రైల్వేస్టేషన్ దారిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. మంగళవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎఇ రాజబాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జమ్మల మడుగులో నాగులకట్ట నుండి రైల్వేస్టేషన్ వెళ్లే దారిలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. జమ్మలమడుగు నుండి విజయవాడ, తిరుపతి, కడపకు రాత్రి, తెల్లవారుజామున రైళ్లు నడుస్తున్నాయన్నారు. చిమ్మ చీకటిలో ప్రయాణికులు వెళ్లాలంటే హడలిపోతున్నారన్నారు. పోలీసు వారు కూడా రైళ్ల రాకపోకల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తే మరింత ఉపయోగకరమన్నారు. విద్యుత్ ఎఇ రాజబాబు స్పందిస్తూ అది మా పరిధిలోకి రాదని, సంబంధిత మున్సిపల్ కార్యాలయం నుండి తమకు దరఖాస్తు వస్తే తప్పక లైన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాఘవ పాల్గొన్నారు.


ఎఇకి వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

నాణ్యమైన దుస్తులు అందించాలి

పులివెందుల టౌన్ : ప్రజలకు నాణ్యమైన దుస్తులు అందించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సూచించారు. పట్టణ పరిధిలోని ఎపి కార్ల్‌లో ఉన్న ఆదిత్య బిర్లా కంపెనీ తయారు చేసే దుస్తులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, రాజేష్ నాయుడు, ఆదిత్య బిర్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

వేంపల్లె : స్థానిక గండి రోడ్డులో ఉన్న అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. వేంపల్లెలోని తిరుమల థియేటర్ యజమాని ఎన్‌పిఆర్ మనవరాలు యశ్వశ్రీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గండి రోడ్డులోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు చేసి వారికి అన్నదానం చేసినట్లు తిరుమల థియేటర్ యజమాని నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్ కుటుంబ సభ్యులు మౌనిక, సతీష్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.


గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, సభ్యులు

ఎన్‌జిఒ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈ నెల 21, 22వ తేదీల్లో విజయవాడలో జరిగే ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలను విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు తాలూకా ఎన్‌జిఒ అధ్యక్షుడు రఘురామిరెడ్డి కోరారు. ఆ మేరకు మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఇంట్లో గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డితోపాటు ఇతర మంత్రులు హాజరవుతారన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి జె.రామసుబ్బయ్య, మహిళా విభాగ చైర్మన్ జయమ్మ, సహాయ అధ్యక్షుడు సదాశివయ్య పాల్గొన్నారు.

అన్నదానానికి పలువురి విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట


సన్మానం అందుకుంటున్న దాత

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి నిత్య అన్నదానం చేయుటకు పలువురు రూ.1.52,232 విరాళం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి తెలిపారు. పులివెందుల వాస్తవ్యులు ప్రముఖ కాంట్రాక్టర్ ఓటకుంట గంగాధర్ నాయుడు, వారి ధర్మపత్ని చంద్రకళ కుమార్తె నందిని పుట్టినరోజు సందర్భంగా రూ.ఒక లక్ష 116, కొండాపురం మండలం పొట్టిపాటి గ్రామ వాస్తవ్యులు వీరాపురం ప్రతాపరెడ్డి ధర్మపత్ని లక్ష్మీ రూ.50,116 విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలను దాతలకు అందజేసినట్లు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే జగన్ ధ్యేయం

ప్రజాశక్తి - చక్రాయపేట

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని జడ్‌పిటిసి టి.శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మాధవి బాలక్రిష్ణ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్నాల్లో భాగంగా వైయస్సార్ చేయూత పథకం ద్వారా మండలంలో 1,350 మందికి ఒక్కొక్కరికి రూ.50వేలు లబ్ధి పొందారని ఎంపిఎం ఆంజనేయులు తెలిపారు. జడ్‌పిటిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్య మంత్రి చేయని పనులను మన ముఖ్యమంత్రి చేసి చూపిస్తున్నారని అన్నారు. పార్టీ, కులాలకు అతీతంగా పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం విద్య, వైద్య, ఆరోగ్యశాఖ, పశు సంరక్షణ వంటి అంశాలపై చర్చించారు. కార్యక్ర మం లో ఎంపిడిఒ శివారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రామక్రిష్ణారెడ్డి, హెచ్ఒ రెడ్డయ్య, ఎపిఒ మధుసూదన్‌రెడ్డి, పశువైద్యాధికారి మధు, వైద్యులు శివప్రసాద్, వాణి, హౌసింగ్ ఎఇ వసురప్ప, ఎలక్ట్రికల్ ఎఇ ప్రవీణ్‌కుమార్ యాదవ్, ఎంఇఒ ఇన్ ఛార్జి జాఫర్ సాధిక్, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ శివారెడ్డి

నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు


గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది

పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు నులి పురుగులను నిర్మూలించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం అర్బన్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్బన్ పరిధిలో 1-19 సంవత్సరాల వయసుగల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపునొప్పి, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలతో బాధపడుతుంటారన్నారు. పిల్లలందరికీ ఆల్బెం డాజోల్ మాత్రలు వేయించాలన్నారు. అనంతరం గోడపత్రాలను ఆవిష్క రించారు. కార్యక్రమంలో ఎంఇఒ సావిత్రమ్మ, సిడిపిఒ హైమావతి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ జయమ్మ, సిఒలు సుబ్బారెడ్డి, వెంకటసుబ్బమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ ఎలక్ట్రీషన్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బాలరాజ్, దస్తగిరి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి రావు, జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలోఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమ సమగ్ర సర్వే యాత్ర-2లో భాగంగా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సం దర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర కార్మికశాఖ ద్వారా భవన నిర్మాణ అదర్ కన్‌స్ట్రక్షన్స్ సంక్షేమం బోర్డు నుండి కార్మికులకు సంక్షేమ పథకాలు మూడేళ్లుగా నిలిపేశారన్నారు. సంక్షేమ బోర్డులో గుర్తింపు పొందిన కార్మికులకు పథకాలు మళ్లీ అందజేయా ల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పులి వెందుల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అధ్యక్షుడు సుభాన్, రాము, ఓబులేష్, భాస్కర్, శివప్ప, రామకృష్ణ, భాస్కర్, సునీల్, ఉత్తమా రెడ్డి పాల్గొన్నారు.